క్లుప్తంగా

ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల: మండల కేంద్రానికి చెందిన గుమ్మడి సత్యం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రూ.1.25 లక్షల విలువ గల ఎల్‌వోసీ అందజేశారు.

నిరుపేద కుటుంబానికి గ్రామస్తుల ఆపన్నహస్తం



నగదు అందజేస్తున్న దాతలు

జగిత్యాలరూరల్: మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన ఓదెల అంజయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడు నిరుపేద కావడంతో సర్పంచ్ అంకం మమత, గ్రామస్తులు దహన సంస్కారాలు నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి రూ.40వేలు విరాళాలు అందజేశారు. అలాగే జగిత్యాల పట్టణానికి చెందిన కొందరు దాతలు రూ.7500 అందజేశారు. బాధిత కుటుంబానికి మొత్తం రూ.47,500 అందించారు. కార్యక్రమంలో అనుమల్ల విజయ్‌కుమార్, కొక్కు రాంరెడ్డి, తాండ్ర జగదీశ్, బత్తుల మహేశ్, మహ్మద్ షఫియోద్దీన్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ సీఐగా ఆరిఫ్ అలీఖాన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కృష్ణకుమార్ ఇటీవల నార్త్‌జోన్ ఐజీకి అటాచ్ కాగా రూరల్ సీఐగా ఆరిఫ్ అలీఖాన్ బాధ్యతలు స్వీకరించారు.

ఎమ్మెల్యేను కలిసిన సీఐ..

జగిత్యాలరూరల్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆరిఫ్ అలీఖాన్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతి



మెట్‌పల్లి: జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా మెట్‌పల్లికి చెందిన జడల తిరుపతిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ శనివారం తెలిపారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తిరుపతి పేర్కొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటుకు విరాళం

కథలాపూర్: మండలంలోని తుర్తి గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటుకు విరాళం అందిస్తామని రైతు సంఘం మండల అధ్యక్షుడు గడ్డం భూమరెడ్డి శనివారం తెలిపారు. గాంధీ విగ్రహం కోసం అయ్యే ఖర్చును తాను సొంతంగా భరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గాంధీ విగ్రహం కోసం దాత సహకరించడంపై సర్పంచ్ కొలకాని శేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

యువత నైపుణ్య సాధనపై దృష్టిపెట్టాలి



మాట్లాడుతున్న గోలి మోహన్

కథలాపూర్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత నైపుణ్య సాధనపై దృష్టిసారించాలని వేములవాడకు చెందిన ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని సిరికొండ, కథలాపూర్ గ్రామాల్లో యువకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి చేతుల్లో సర్టిఫికెట్లు పట్టుకున్న యువతకు సరైన గైడెన్స్ లేక ఊర్లకే పరిమితమవడం బాధాకరమన్నారు. ఉన్నత విద్యతోపాటు నైపుణ్య శిక్షణను ఉపయోగించుకుంటే యువత త్వరగా ఉపాధి పొందే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. గత నెలలో తమ సంస్థ ద్వారా జాబ్‌మేళా నిర్వహిస్తే భారీ స్పందన వచ్చిందని, పలువురికి ఉద్యోగ అవకాశాలు దక్కాయన్నారు. యువత వెట్టిచాకిరీ పనులకు గల్ఫ్ బాట పట్టొద్దని, మంచి స్కిల్‌తో గల్ఫ్ బాట పడితే ఉద్యోగావకాశాలు దక్కుతాయన్నారు. సర్పంచ్ గాండ్ల వీణ, ఎంపీటీసీ దొప్పల హైమావతి, నాయకులు గసికంటి వేణు, ఆకుల నర్సయ్య, గాంధారి రమణ, పోకతోట రాజం, జలందర్, స్వామి పాల్గొన్నారు.



ధర్మపురి అక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం



మల్లాపూర్: కొత్తదాంరాజుపల్లిలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



సారంగాపూర్: గుట్టరాజేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం



రాయికల్‌లోని చెన్నకేశవనాథ ఆలయంలో ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల: శివదర్శనం కోసం బారులు తీరిన భక్తులు

వైభవంగా మహాశివరాత్రి జాతర

హరిహర నామస్మరణలతో జగిత్యాల జిల్లా కేంద్రంలో శైవక్షేత్రాలు మార్మోగాయి. వేల సంఖ్యలో భక్తులు శివలింగ దర్శనానికి, పూజలకు తరలిరావడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం తెల్లవారుజామునుంచే ఆయాల్లో సర్వదర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో శివ కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఒకరోజు ఉపవాస దీక్షలు పాటించారు. అలాగే భక్తులు దీపారాధన చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



కథలాపూర్: చింతకుంటలోని శివాలయంలో జాగరణ చేస్తున్న భక్తులు



ఇబ్రహీంపట్నం: ఎర్దండిలో గోదావరి జలాలను తీసుకువస్తున్న భక్తులు



రాయికల్: కొత్తపేటలో పట్టువస్త్రాలతో తహసీల్దార్



మల్లాపూర్: సోమేశ్వర కొండపై కల్యాణం



జగిత్యాల: అభయాంజనేయస్వామి ఆలయంలో..



కోరుట్లరూరల్: యూసుఫ్‌నగర్‌లో..



మెట్‌పల్లి: ఓంకారేశ్వరాలయంలో పూజలు



గొల్లపల్లి: లక్ష్మీపూర్‌లో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి



పెగడపల్లి శివాలయంలో కల్యాణోత్సవం



ఇబ్రహీంపట్నం: ఎర్దండిలో కల్యాణం..

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

రాయికల్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం రాయికల్ మండలంలోని సింగరావుపేట, శ్రీరాంనగర్, అల్లీపూర్, ఆలూరు, ఉప్పుమడుగు, కుమ్మరిపల్లి గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యం అందించడమే ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం అల్లీపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సమక్షంలో వివిధ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. పట్టణంలోని తుర్కకాశీనగర్‌లో రూ.30లక్షల నిధులతో నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని, దీని ద్వారా కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, సర్పంచులు రాంచందర్‌రావు, రాజమౌళి, గంగారెడ్డి, చింతలపల్లి స్వప్న, భాగ్యలక్ష్మి, ఎంపీటీసీలు మోర విజయలక్ష్మి, దొంతి నాగరాజు, సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దీటి రాజిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ ముఖీద్ పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు

జగిత్యాల: పేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నామని, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం పావని కంటి ఆస్పత్రిలో 9 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేశారు. డాక్టర్ విజయ్, రియాజ్, సమిండ్ల శ్రీనివాస్, గంగాధర్, సాయి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి



శోభాయాత్ర నిర్వహించే టవర్‌సర్కిల్ ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ భాస్కర్

జగిత్యాలక్రైం: పోలీస్‌స్టేషన్లలో పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని ఎస్పీ భాస్కర్ ఆదేశించారు. శనివారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. వాహనాల పార్కింగ్ రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్‌హెచ్‌వో, మెయిన్ రెస్ట్ రూమ్, లాకప్ గది పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, బ్లూకోల్ట్స్, పెట్రో కార్స్ తదితర విభాగాల విధులు, విచారణ, ఇతర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమలలో డీఎస్పీ ప్రకాశ్, పట్టణ సీఐ కిశోర్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా శోభాయాత్ర

ఛత్రపతి శివాజీ శోభయాత్ర ప్రశాంతంగా నిర్వహించుకోవాలి ఎస్పీ భాస్కర్ సూచించారు. జిల్లా కేంద్రంలో చేపట్టే శోభయాత్ర రూట్‌ను ఎస్పీ పరిశీలించి పలు సూచనలు చేశారు. మంచినీళ్ల, తీన్‌ఖని, టవర్‌సర్కిల్ ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాశ్, టౌన్ సీఐ కిశోర్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు కలుషితం

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలో శనివారం సరఫరాల అయిన మిషన్ భగీరథ నీరు కలుషితంగా ఉన్నాయి. దీంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. గ్రామ శివారులో పైప్‌లైన్ లీకేజీ కావడంతో మురికి నీరు వచ్చినట్లు అధికారులు గ్రామస్తులకు తెలిపారు.



కలుషితమైన భగీరథ నీరు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

కథలాపూర్: మండలంలోని సిరికొండలో ఐదుగురు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు స్థానిక ప్రజాప్రతినిధులు శనివారం తెలిపారు. మరిశెట్టి విజయలక్ష్మికి రూ.12వేలు, గంగుల విజయలక్ష్మికి రూ.24వేలు, బోయిని చిన్ననర్సుకు రూ.36వేలు, కొడిపెల్లి నిశితకు రూ.60వేలు, వడ్డెటి గంగాధర్‌కు రూ.20వేల విలువ గల చెక్కులు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దొప్పల హైమావతి, సర్పంచ్ గాండ్ల వీణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బత్తుల నరేశ్, బీఆర్‌ఎస్ నాయకులు ఆకుల నర్సయ్య, ముంజ దశాగౌడ్, ముజీబ్, రాజు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్‌కు బీడీ కార్మికుల వినతి

కథలాపూర్: మండలంలోని బొమ్మెన గ్రామానికి వచ్చిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు బీడీకార్మికులు శనివారం వినతిపత్రం సమర్పించారు. రిటైర్డ్ బీడీ కార్మికులకు వచ్చే పీఎఫ్ పింఛన్ రూ.1,000 లోపు వస్తోందని, అధికంగా వచ్చేలా కార్మికశాఖ మంత్రితో చర్చించాలని విన్నవించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కార్మికులు గట్ల గంగాధర్, రాపెల్లి నర్సమ్మ, లక్ష్మి, పంబాల లక్ష్మి, గంగు ఉన్నారు.

ఎంపీ బండి సంజయ్ పర్యటన

మేడిపెల్లి: భీమారం మండలంలోని కాచారం, రాగోజీపేట్ గ్రామాల్లో శనివారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాచారంలో శివాజీ విగ్రహాన్ని ప్రారంభించారు. రాగోజీపేట్ పంచాయతీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు తుల ఉమ, పార్టీ మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, సర్పంచ్ లహరిక, దశరథరెడ్డి, రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

బుగ్గారం: అటవీ ప్రాంతంలో కొలువైన సంతానయుక్త శ్రీసాంబశివ నాగేశ్వరాలయాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్, స్నేహలత దంపతులు స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, పలువురు ఇతర రాష్ట్రస్థాయి నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి మొక్కులు చెల్లించారు.

నక్క రాజుకు అభినందనల వెల్లువ..

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతీ సంవత్సరంలాగే ఈసారి సైతం 24 గంటల నిర్విరామ భక్తిగీతాలాపన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న స్థానిక కళాకారుడు నక్క రాజును మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రొఫెసర్ కోదండరాం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రాజుకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీఎంస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, నాయకులు జోగినపెల్లి సుచేందర్, గాలిపెల్లి మహేశ్, అబ్దుల్ రహమాన్, మూల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



నక్క రాజును సన్మానిస్తున్న మంత్రి ఈశ్వర్

అటెన్షన్ ప్లీజ్



మహిళా సంఘ భవనం ప్రారంభించేదెన్నడు?

సారంగాపూర్: మండలంలోని కోనాపూర్ గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించిన మహిళా సంఘ భవనం మూడేళ్లుగా తెరుచుకోవడం లేదు. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా దీన్ని ప్రారంభించడం లేదు. కారణాలు ఏమైనప్పటికీ పరిష్కారం చూపాల్సిన అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో భవనం నిరుపయోగంగా మారింది. దీనిని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ మహిళా సంఘ సభ్యులు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారి పేరు : లక్ష్మీనారాయణ, డీఆర్‌డీఏ పీడీ

ఫోన్ నంబర్: 94417 23979

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినిపల్లి, మోడల్ స్పోర్ట్స్ అకాడమీ ఆదిలాబాద్, కిన్నెరసాని పాఠశాల కొత్తగూడెం, ఉట్నూరు, ఆదిలాబాద్ జిల్లా, కొత్తగూడూరు, మహబూబాబాద్ జిల్లా, ఆసిఫాబాద్, కాచనపల్లి, కొత్తగూడెం జిల్లా పాఠశాలల్లో 2023–24 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాలోని గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయంలో సమర్పించాలి. జిల్లాస్థాయి కమిటీ ద్వారా 25 నుంచి 28వ తేదీ వరకు అర్హుల ఎంపిక ప్రక్రియ చేపడతారు. వివరాలకు 90591 75379 సంప్రదించండి.

యువతికి ఆర్థికసాయం

జగిత్యాల: పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన రవీందర్–లక్ష్మి దంపతుల కూతురు జ్యోత్స్నకు ఇటీవల వివాహం నిశ్చయమైంది. కాగా వీరిది నిరుపేద కుటుంబం కావడంతో 15వ వార్డు కౌన్సిలర్ తోట మల్లిఖార్జున్ రూ.5వేలు అందజేశారు. ఆర్థిక సాయం చేయాలనుకున్న వారు నేరుగా గానీ, ఫోన్‌పే 75693 09445 నంబర్‌కు పంపి ఆదుకోవాలని వారు కోరారు.

అధికారులూ.. నిర్లక్ష్యం వీడండి

మెట్‌పల్లి: మిషన్ భగీరథ లీకేజీల మరమ్మతు కోసం పట్టణంలోని జాతీయ రహదారి పక్కన కొన్నిరోజుల క్రితం ఈ గుంతను తవ్వారు. కానీ అక్కడ ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక్కడే కాదు భగీరథ అధికారులు మరమ్మతు చేపట్టే ప్రాంతాల్లో ఎక్కడా కూడా సూచిక బోర్డులు పెట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలు తవ్విన చోట సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రమాదకరంగా ఉన్న గుంత

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం

మెట్‌పల్లి: పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు హోమం చేశారు. అనంతరం శ్రీగోవిందమ్మ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, శ్రీరామోజు ప్రవీణ్, కలికోట లక్ష్మణ్, రాంప్రసాద్, ఇల్లెందుల మురళి పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న భక్తులు